# జిల్లాలో ఇంధన కొరత లేదు


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దీపక్ తివారీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రభాత వార్త:** జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాకు ఎటువంటి ఆటంకం లేదని, ప్రజలు మరియు వాహనదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పెట్రోల్ పంపుల యజమానులు, సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, సరఫరా నిరంతరాయంగా సాగేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెట్రోల్ బంకుల వద్ద ఇంధన లభ్యత, ధరల ప్రదర్శన, సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని యజమానులను ఆదేశించారు. ముఖ్యంగా స్టాక్ లోపాలు లేకుండా చూసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలను వినియోగదారులకు కనిపించేలా బోర్డులపై ప్రదర్శించాలని సూచించారు.

నిబంధనలు ఉల్లంఘించకుండా, కొలతల్లో మోసాలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కోసం ప్రతి పెట్రోల్ పంపు వద్ద తహసీల్దార్, పోలీస్ సిబ్బందితో కూడిన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కమిటీలు నిరంతరం తనిఖీలు చేస్తూ ఎటువంటి అక్రమాలు జరగకుండా నిరోధిస్తాయని పేర్కొన్నారు. వినియోగదారులకు మర్యాదపూర్వక సేవలు అందించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇంధన కొరత ఏర్పడకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాము నాయక్, జిల్లా సరఫరా అధికారి (డిఎస్ఓ) సుదర్శన్, ఆర్టీఓ వెంకట్ రెడ్డి, జిల్లా అధికారులు, పెట్రోల్ పంపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో పిడుగుపాటుకు ఒకరి మృతి

..మరో ఇద్దరి వ్యక్తులకు పనిచేయని కాళ్ళు, చేతులు

**పెద్దేముల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పిడుగుపాటుకు ఓ వ్యక్తి మృతిచెందగా, మరో ఇద్దరి వ్యక్తులకు కాళ్ళుచేతులు పనిచేయని సంఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కొండాపూర్‌లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..కొండాపూర్ గ్రామానికి చెందిన కోడి ఆనందం (45) ఏర్పుల జాను, నీరటి నర్సిములు ముగ్గురు కలిసి ఎప్పటి మాదిరిగానే తమ మేకలను మేపడానికి పోలానికి వెళ్లారు. అయితే గాలి వానతో మెరుపులు రావడంతో గ్రామానికి చెందిన మొగులమ్మ పొలం వద్ద ఉన్న చింతచెట్టు దగ్గరికి వెళ్లారు. ఉరుములు, మెరుపులతో పిడుగు పడటంతో కోడి ఆనందం అక్కడికక్కడే మృతిచెందాడు. నీరటి నర్సిములు, ఏర్పుల జానుకు కాళ్ళు చేతులు పనిచేయకపోవడంతో తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ఆలయ పునఃనిర్మాణ పనులను వేగవంతం చేయాలి

కలెక్టర్ దీపక్ తివారి


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**కొడంగల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** కొడంగల్ ప్రాంత శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, అట్టి ఆలయం పునఃనిర్మాణ పనులకు సంభందించి ఇండ్లు తీసే కార్యక్రమాన్ని వేగవంతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గం కడా అభివృద్ధి అధికారి వెంకట్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ఆలయం నిర్మాణ పనులు, ఆలయ విస్తరణలో భాగంగా ఇండ్లు తీసే కార్యక్రమం, లేఔట్‌ను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లు తొలగించారు. ఇంకా తొలగించాల్సినవి ఎన్ని ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు తొలగించే కార్య్రకమాన్ని రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు తహశీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ తదితరులు ఉన్నారు.

## ఆలయ ప్రతిష్ట ఉత్సవంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే


గుండ్లపోచంపల్లిలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎంపి ఈటల


ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్‌పూర్‌లో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, ఏప్రిల్ 29. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లిలో శ్రీరాజరాజేశ్వర స్వామి, శివ పంచాయత, శ్రీ సీతారామచంద్ర స్వామి, నవగ్రహ, ధ్వజస్తంభ శిఖర సిర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిలు వేరు వేరుగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణం, శిఖర ప్రతిష్ట వంటి పవిత్ర కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి, ఆధ్యాత్మిక చైతన్యానికి దోహదపడతాయని వారి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, వివిధ పార్టీ నాయకులు గోపు శ్రీనివాస్‌రెడ్డి, రమణ రెడ్డి, దొడ్ల మల్లికార్జున్, కృష్ణ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**డబిల్‌పూర్‌లో...**

ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్‌పూర్‌లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, కౌన్సిలర్లు సురేష్‌రెడ్డి, భాస్కర్, నాయకులు రాజమల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ యాదవ్, రఘుపతిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# పదవతరగతి పరీక్షా ఫలితాల వెల్లడి

-మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 95.24శాతం ఉత్తీర్ణత

-మేడ్చల్ జిల్లా విద్యా అధికారి విజయకుమారి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో పదవతరగతి పరీక్షా ఫలితాలలో 95.24శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణలయ్యారు. బుధవారం పదవతరగతి పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. జిల్లాకు సంబంధించి పదవతరగతి ఫలితాలను డిఇఓ విజయకుమారి వివరించారు. ఈ ఫలితాలలో ఉత్తీర్ణతలో బాలికలదే పై చేయిగా నిలిచారు. మేడ్చల్ జిల్లాలో 903 ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 48,855మంది హాజరు కాగా వీరిలో 46,531మంది విద్యార్థులు (95.24శాతం) ఉత్తీర్ణులయ్యారు. పరీక్షలు రాసిన వారిలో బాలురు 25,393మంది ఉండగ, వీరిలో ఉత్తీర్ణులైన వారు 23,955మంది బాలురు (94.34శాతం) ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. పరీక్షలు రాసిన బాలికలు 23,462మంది ఉండగ వీరిలో 22, 576మంది ఉత్తీర్ణులు (96.22శాతం) అయ్యారు. అయితే బాలుర కన్నా బాలికలే ఫలితాలలో పై చేయిగా నిలిచారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా పదవతరగతి పరీక్షా ఫలితాలలో 95.24శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి వివరించారు. ఈ పదవ తరగతి పరీక్షలు మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే.

# యాలాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

-ఓటరు జాబితా నమోదు ప్రక్రియాలో పురోగతిపై కలెక్టర్ అసంతృప్తి

-పెట్రోల్,డిజిల్ పక్కదారి పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం


ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్

**యాలాల ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ యాలాల మండలంలో పర్యటించారు. మండల తహీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, యాలాలలోని ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణలో యాలాల మండలం వెనుకబడి ఉందని, ఓటరు జాబితా నమోదు ప్రక్రియలో పురోగతి ఉండాలని ఆయన ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు,. పెట్రోల్, డిజిల్ పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. పెట్రోల్ బంకులను తనిఖీ చేసి పక్కదారి పట్టకుండా చూడాలన్నారు. రైతులకు యూరియా కొరత లేకండా సంబందిత అధికారులు చూడాలన్నారు. నఖిలీలకు తావు లేకుండా ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని, టాస్క్‌పోర్స్, నిఘా వ్యవస్థలు ముమ్మర తనిఖీలు చేయాలని ఆన ఆదేశించారు. రైతులకు యాప్ ద్వారా యూరియా సకాలంలో అందేలా చూడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పృఆయతీ భవనాల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందివ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిఎఓ రాజారత్నం, డిఎమ్అండ్‌హెచ్ఓ స్వర్ణ కుమారీ, ఎంపిడిఓ, ఎమ్మార్వో, ఎంఇఓ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరామ్‌కు సన్మానం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎదులాబాద్ డివిజన్ అవుషాపూర్ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను తార్నాకాలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్‌ఉపాధ్యక్షులు కంచర్లవెంకట్‌రెడ్డి, నాయ కులు షానూర్‌బాబులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో జేఏసీ కన్వీనర్‌గా కీలకంగా పనిచేసిన కోదండరామ్ అందించిన సేవలను గుర్తించి సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారని వారు పేర్కొన్నారు.

## వడగళ్ళతో అకాల వర్షం



ఆమనగల్లులో పట్టణంలో కురిసిన వర్షం

**ఆమనగల్లు, ఏప్రిల్29, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో బుధవారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. ఒకవైపు సూర్యాస్తమం అవుతుండగా మరోవైపు వాన కురవడం విశేషం. వర్షంలో వడగళ్ళు రాలడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. దాదాపు 30 నిమిషాలు కురిసిన వానతో రోడ్లు ఒక్కసారిగా జలమయమయ్యాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండవేడిమి, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న జనానికి అకాల వర్షం కాస్త ఉపశమనం కలిగించింది.

# అసలే వృధ.. ఆపై వృధా..

...నీటి సరఫరాలో ఎందుకీ నిర్లక్ష్యం ..రాత్రి 11 గంటల నుంచి వృధాగా మిషన్ భగీరథ నీరు.. ..భాగ్యనగర్ కాలనీలో చిత్రం.. పలుచోట్ల పలుమార్లు ఇదే.. వేసవి ఎద్దడి పెంచుతున్నారా.. తగ్గిస్తున్నారా.. అధికారుల తీరుపై జనం మండిపాటు

**షాద్‌నగర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** వేసవి వచ్చిందంటే చాలు.. నీటి సరఫరా అనేది ఒక సవాలు.. కానీ అలాంటి సవాలును తేలికగా తీసుకుంటూ ఇష్టారాజ్యంగా నీరు వృధా చేస్తూ మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్యాన్ని కనుబరుస్తు న్నారు. వేసవి ఎద్దడిని తగ్గించాల్సింది పోయి పెంచే ప్రయత్నం చేస్తున్నారు.. ఇలాంటి పరిస్థితులు పలుమార్లు, పలుచోట్ల కనిపిస్తున్నాయి.. భాగ్యనగర్ కాలనీలో కనిపించిన సంఘటన తాజా ఉదాహరణ. ఇక్కడ రాత్రి 11 గంటల నుంచి మిషన్ భగీరథ నీరు లీటర్ల కొద్ది వృధాగా నేల పాలవుతుంది. ఇప్పటికే పలుచోట్ల తాగునీటి ఇబ్బందులు క్రమక్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి అవసరమైన బోర్లు, ట్యాంకర్లు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు సూచిస్తున్నారు. కానీ ఇక్కడ మిషన్ భగీరథ అధికారులు మాత్రం లీకేజీ అవుతున్న నీరును కనీసం పట్టించుకోకుండా గంటలకొద్దీ వృధాగా నేలపాలు చేస్తున్నారు. గతంలో కూడా పలుచోట్ల లీకేజీల కారణంగా తాగునీరు వృధాగా పోయిన సందర్భాలు చోటు చేసుకున్నాయి. వీటిని ఎప్పటికప్పుడు నివారించాల్సింది పోయి అధికారులు మీనా వేషాలు లెక్కించడం పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**ఇదీ పరిస్థితి..**

షాద్‌నగర్ నియోజకవర్గంలో రెండు పులపాలికలతో పాటు, అన్ని మండలాలలో కలిపి 1105 తాగునీటి బోర్లు అందు బాటులో ఉన్నాయి. అయితే ఇందులో 70 శాతం మాత్రమే పనిచేస్తున్నాయి. మిగతా వాటిని కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని ఇటీవలనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులకు సూచించారు. మరోవైపు మిషన్ భగీరథ నీరు కూడా వస్తుండడంతో ఇప్పటిదాకా జనాలకు వేసవి నీటిఎద్దడి కనిపించడం లేదు. కానీ వేసవి నీరు సమృద్ధిగా అందుబాటులో ఉండాలంటే నీటిని వృధా చేయకుండా పొదుపుగా కాపాడుకోవాల్సిన బాధ్యత అటు మిషన్ భగీరథ అధికారుల పైన, ఇటు మునిసిపాలిటీ సిబ్బంది పైన ఉంది. కానీ పలుమార్లు ఇలాంటి నిరక్ష్యాల్లు వెలుగులోకి రావడంతో భవిష్యత్తులో సమస్యలు ఎదురయ్యే అవకాశం కనిపిస్తుంది. ఇకనైనా అధికారులు స్పందించి ప్రజలకు అందాల్సిన నీరును వృధా చేయకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని నీటి వినియోగదారులు కోరుతున్నారు.

## బాధ్యతగా పనిచేస్తే ఫలితం దానంతటదే..



గౌరవ వందనం స్వీకరిస్తున్న అడిషనల్ డిజి, ఫ్యూచర్ సిటీ సిపి సుధీర్

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** వృత్తిరీత్యా ప్రతి పనిలోనూ ఎత్తుపల్లాలు సహజమని ఫలితం ఆశించకుండా బాధ్యతగా పనిచేస్తే సత్ఫలితాలు దానంతట అవే వస్తాయని అడిషనల్ డీజీ, ఫ్యూచర్ సిటీ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు. గురువారం పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం 3వ బెటాలి యన్‌లో బుధవారం ఆయనకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి పోలీసుల సమిష్టి కృషి వల్లే ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. తన 31 ఏళ్ల సర్వీసులో నాలుగు సార్లు సీపీగా పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని భావోద్వేగానికి లోనయ్యారు.

## తూంకుంట రైతులు, స్థలయజమానులతో జిల్లా కలెక్టర్ సమావేశం

...రాజీవ్‌రహదారిన ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు కోసం తూంకుంటలో భూములను పరిశీలించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

..కలెక్టరేట్‌లో బాధిత రైతులు, స్థల యజమానులతో ధర నిర్ణయంకు జరిగిన సమావేశం






తూంకుంట రాజీవ్‌రహదారిన భూములు కోల్పోతున్న రైతులు, స్థలాల యజమానుల సమావేశంలో కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతున్న దృశ్యం


మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి రాజీవ్‌రహదారిన తూంకుంటలో రోడ్డు వెడల్పులో పోతున్న భూములను పరిశీలించిన దృశ్యం

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** తూంకుంటలోని రాజీవ్‌రహదారిన ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు వస్తున్నందున రోడ్డులో పోతున్న భూములను,స్థలాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సందర్శించి పరిశీలించారు. బుధవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని తూంకుంట రాజీవ్‌రహదారిన ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు నిర్మాణంలో పోతున్న భూములను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అయితే దీనికి ముందుగా జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బాధిత రైతులు,స్థల యజమానులతో సమావేశం నిర్వహించారు. డిఎల్ఎన్‌సి మీటింగ్ నిర్వహించి రాజీవ్‌రహదారి కోసం స్వచ్ఛందంగా భూమిని ఇచ్చేందుకు ముందుకు వచ్చిన తూంకుంట రైతులు, స్థలయజమానులతో జిల్లా కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధర నిర్ణయంను సమావేశంలో నిర్ణయించారు. రాజీవ్‌రహదారికి భూమిని ఇవ్వటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రైతులు,స్థల యజమానులతో కలెక్టర్ మనుచౌదరి చర్చించారు. రాజీవ్‌రహదారిన తూంకుంటలో కారిడార్ రోడ్డు నిర్మాణం ఆ రోడ్డు వెడల్పులో పోతున్న స్థలాలను పరిశీలించి ధరను నిర్ణయించారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మనుచౌదరితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాలతి, శామీర్‌పేట మండల తహసీల్దార్ సుచరితలు పాల్గొనగా

# పది ఫలితాల్లో కెవిసిఎస్ ప్రభంజనం


జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాయి వినీత్ 592/600 | సి సౌమ్యశ్రీ 589/600 | డీ సాన్వీ 589/600 | వైభవరి పింపుల్ 587/600

**తాండూరు, మార్చి 29, ప్రభాతవార్త :** పదవ తరగతి ఫలితాల్లో తాండూరు పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పది ఫలితాల్లో పాఠశాల విద్యార్థి సాయి వినీత్ 592/600 మార్కులతో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించి అదుర్స్ అనిపించింది. అదేవిధంగా పాఠశాలలో చదువున్న విద్యార్థిని సి సౌమ్యశ్రీ 589 మార్కులు, డి సాన్వీ 589 మార్కులు, వైభవరి పింపుల్ 587 మార్కులు, సి శ్రీనిత ప్రియా 582 మార్కులు, ఎం భవాని 580 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ప్రథమ ర్యాంకుతో పాటు పాఠశాల స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్‌లు మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గత ఏడాది కూడా పటేల్ అమూల్య 586/600 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారని, ఈ ఏడాది ఫలితాల్లో పాఠశాల విద్యార్థి సాయి వినీత్ 592/600 సాధించి జిల్లా టాపర్‌గా ర్యాంక్ సాధించగం ఎంతో గర్వంగా ఉందన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధనతో పాటు అన్ని రంగాలలో మెలుకువలు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చక్కటి బోధన అందించిన ఉపాధ్యాయులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## బెదిరింపులు తాళలేక ...

# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య


తులసి బాయ్ (ఫైల్ ఫోటో)

**ధారూర్, ఏప్రిల్ 29, ప్రభాత వార్త:** ఓ మహిళా కానిస్టేబుల్ బలవన్మరణానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. స్టేషన్ ధారూర్ గ్రామానికి చెందిన తులసి బాయి వికారాబాద్ హెడ్ క్వార్టర్స్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ, అక్కడే ఒక గదిని అద్దెకు తీసుకుని నివసిస్తోంది. ఆమె సోదరుడు రాజు ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుండగా, అతనితో పాటు పనిచేసే నల్గొండ జిల్లా మునుగోడుకు చెందిన మోనిక అనే యువతి కూడా గత ఏడాది కాలంగా వీరితోనే ఉంటోంది.

అయితే ఇటీవల రాజుకు, మోనికకు మధ్య గొడవలు జరగడంతో మోనిక అక్కడి నుండి వెళ్లిపోయింది. ఈ క్రమంలో ఈ నెల 27వ తేదీన మోనిక తన కుటుంబ సభ్యులతో కలిసి వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో రాజుపై ఫిర్యాదు చేసింది. రాజు తనను వెంటాడుతూ టార్చర్ చేస్తున్నాడని, దీనికి తులసి బాయి కూడా సహకరిస్తోందని ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తులసిని.. మోనిక, ఆమె సోదరుడు మధు, స్నేహితుడు శేఖర్ కలిసి తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలుస్తోంది. "నిన్ను బ్రతకనివ్వం.. నీ ఉద్యోగం ఎలా చేస్తావో చూస్తాం" అంటూ వారు నేరుగా బెదిరించడంతో తులసి బాయి తీవ్ర మనస్తాపానికి లోనైంది.

ఆ వేధింపులు భరించలేక బుధవారం ఉదయం సమయం లో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తులసి ఉరివేసుకుంది.

గమనించిన స్థానికులు వెంటనే ఆమెను వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.

తోటి ఉద్యోగి మరణంతో పోలీసు శాఖలో విషాదం నెలకొంది. ఈ మేరకు తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ధారూర్ ఎస్ఐ సున్నం రాఘవేందర్, తులసి మృతికి గల కారణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# నకిలీ ఐఫోన్‌ల పేరుతో అమాయకులకు బురిడి

-ముఠా సభ్యులు అరెస్టు...నకిలీ ఐఫోన్,ఎయిర్ ప్యాడ్స్, ఐవాచెస్‌లు స్వాధీనం

-వివరాలు వెల్లడించిన శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్



వివరాలు వెల్లడిస్తున్నా శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్


స్వాధీనం చేస్తున్న నకిలి ఐఫోన్ మొబైల్స్,ఎయిర్ ప్యాడ్స్, ఐవాచెస్‌లు

**రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్29,ప్రభాతవార్త :** తక్కువ ధరకే ఐఫోన్‌లు అంటూ అమాయకులను బురిడి కొట్టిస్తున్న ముఠా సభ్యులను శంషాబాద్ ఆర్‌జిఐఎ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్ వెల్లడించారు... ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ ప్రాంతానికి చెందిన 9 మంది నిందితులు మహమ్మద్ అనాజ్, మహమ్మద్ ఫార్మన్, మహమ్మద్ అబ్దుల్, మహమ్మద్ జునీద్, మోహిద్ వాసిన్, మహమ్మద్ సోయబ్ కురుషి, ధనుష్ అహ్మద్, మోహిద్ షకీబ్, రవి కమలేష్ గుప్తాలు ముఠా సభ్యులుగా ఏర్పడ్డి శంషాబాద్ ఎయిర్‌పోర్టు రోడ్డులో అమాయకులను ఆసరాగా చేసుకొని తక్కువధరకే నకిలీ ఐఫోన్ మొబైల్, ఇయర్‌ఫోన్స్, ఐవాచ్‌లు అమ్ముతు న్నారు. ఈ క్రమంలో ఈనెల 27 ఓఫిర్యాదుదారుడు ఎయిర్‌పోర్టురోడ్డులో తక్కువ ధరకు ఐఫోన్ అంటూ నిందితులు చెప్పగా బాధితుడు నిజమేనని నమ్మి మొదటగా 30 వేలు చెల్లించి నకిలీ ఐఫోన్ కొనుగోలు చేయగా మరో వ్యక్తి వచ్చి మరో ఐఫోన్ ఉందని చెప్పాగా అది కూడా 18వేలకు కొనుగోలు చేసే ప్రయత్నం చేయగా నిందితులు అమౌంట్ తీసుకొని పరారు అయ్యారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా డిసిపి ఆదేశాల మేరకు ఆర్‌జిఐఎ పోలీసులు బుధవారం ఎయిర్‌పోర్టులో వీరు కనిపించడంతో అదుపులో తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. దీంతో నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా ఘూజియాబాద్‌కు చెందిన వీరు ఢిల్లీ, ముంబై నుండి రవి అనే వ్యక్తి కొరియార్ ద్వారా నకిలి ఐఫోన్, ఎయిర్‌పోన్స్, వాచ్‌లు పంపించి వీరితో దందా కొనసాగిస్తున్నారని తెలింది. ఇంతకు ముందు వీరు శంషాబాద్ పోలీసుస్టేషన్‌తోపాటు మరో రెండు పోలీసు స్టేషన్‌లో ఆరు కేసుల్లో నిందితులుగా ఉన్నారు. నిందితుల నుండి నకిలీ యాపిల్ మొబైల్స్ 2 ,14ఎయిర్‌ఫోన్స్,14 వాచ్‌లతో పాటు రెండు వాహనాలను సీజ్ చేసి ఆరుగురు నిందితులను రిమాండ్ తరలించారు. 9 మంది నిందితుల్లో దినేష్ అహ్మద్ మహమ్మద్ ,రవి కమలేష్ గుప్తా పరారీలో ఉన్నారు. కేసును చాకచాక్యం చేధించడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని డిసిపి అభినందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## సమాజంలో మీడియా పాత్ర కీలకం: వైఎస్ఆర్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** నిబద్ధతతో సమాజంలో జరుగుతున్న నిజాలను ప్రజలకు తెలియజేస్తూ న్యాయం వైపు నడిపించే శక్తిగా పత్రికా సోదరులు పనిచేయాలని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి-బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రెస్‌క్లబ్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని జిల్లా కమిటీని శాలువాలతో సన్మానించారు. పత్రికా ధర్మాని కాపాడుతూ ప్రజలకు సేవలందించాలని, ప్రభుత్వానికి ప్రజలకు సంధానంగా మీడియా పనిచేస్తేనే ప్రజాసమస్యలు తీరుతాయని ఆయన తెలిపారు. జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కళ్లేపల్లి రవిచంద్ర, ప్రధానకార్యదర్శి పాక రవీందర్, సభ్యులు వెంకట్‌రెడ్డి, పన్నాల బాల్‌రెడ్డి, దేశం కృష్ణగౌడ్, పండుగ రామకృష్ణ, రవికిరణ్‌రెడ్డి, రామారావు, వెంకటేశ్వర్లు, మల్కయ్య, రచ్చ శ్రీనివాస్, క్యాతం రవి, భూపాల్, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

**చౌడపూర్ ,ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**



పెళ్లికి సాయం అందజేస్తున్న సర్పంచ్

వికారాబాద్ జిల్లా, చౌడపూర్ మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన యవతి ఆలుగడ్డ సంధ్య వివాహానికి గ్రామ సర్పంచ్ మధుసుధన్ రెడ్డి పుస్తె మెట్టెలు అందించి తన ఉధారతను చాటుకున్నాడు..యువతి తల్లి తండ్రులు తన చిన్నప్పుడే మరణించారని, సంధ్య వివాహానికి తన వంతుగా సహకారం అందించాలని ముందుకు వచ్చానని సర్పంచ్ తెలిపారు. నలుగురు అక్కచెల్లెలు ఉన్న పేద కుటుంబం అవ్వడంతో యువతి వివాహానికి అండగా నిలుస్తూ ఇరవైనాలుగువేల రూపాయల విలువగల పుస్తె మెట్టెలు అంధించిన సర్పంచ్ ఉదారతను గ్రామస్తులు కొనియాడారు.

## మంజూరైన అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి



ఎంఎంసి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికాగుప్తాకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ఎంఎంసి ఉప్పల్ జోన్ ఘట్‌కేసర్ డివిజన్ పరిధిలో గత సంవత్సరం మంజూరైన పలు అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను పూర్తి పనులను చేపట్టాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ బుధవారం ఎంఎంసి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికాగుప్తాను కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో పలు చోట్ల నెలకొన్న సమస్యలు, అవసరమైన పనులను ప్రతిపాదించగా అప్పటి మున్సిపల్ ప్రత్యేకాధికారిణి-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆమోదంతో గత మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేశ్ 2025-26 సంవత్సరానికి గాను 2025 జనవరిలో పనులను మంజూరు చేశారని తెలిపారు. రైల్వేగేటు నుంచి గీతామందిర్ ముందుగా ద్వారకానగర్ వరకు డ్రైనేజీ, కరీంగూడ చౌరస్తా నుంచి ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డు వరకు బిటి రోడ్డు, చిన్నచెరువు నుంచి గాంధీనగర్ వరకు డ్రైనేజీ, కొండాపూర్ డంపింగ్‌యార్డు వద్ద హిందూ స్మశానవాటిక అభివృద్ధి, ఎదులాబాద్‌రోడ్డులోని పెట్రోల్ బంకు నుంచి బైపాస్ రహదారి సర్వీస్‌రోడ్డు వరకు 900 మీటర్ల దయా స్ట్రోకు నీటిడ్రైనేజీ లైను, కొండాపూర్ మెయిన్‌రోడ్డు నుంచి ఈదమ్మ కాలనీ వరకు బిటి రోడ్డు, పలు కాలనీల్లో అంతర్గత డ్రైనేజీ పనులు, నారాయణగార్డెన్ నుంచి ఎదులాబాద్ రోడ్డు కనకదుర్గ వైన్స్ వరకు సిసి రోడ్డు పనులు మంజూరు చేశారని వెంటనే నిధులు కేటాయించి పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ జడ్‌సీకి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మామిళ్ల సతీష్, మామిళ్ల మల్లేశ్, సయ్యద్ అహ్మద్‌లు ఉన్నారు.



## ముచ్చింతల గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపిఓ సురేష్ మోహన్

-విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ కార్యదర్శి జ్యోత్స్నకి షోకాజ్ నోటీస్ జారీ

**రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ బుధవారం శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ గ్రామ పంచాయితీ లో ఆకస్మిక తనిఖీలు చేశారు. గ్రామంలోని కొంపోస్ట్ యార్డు ఆకస్మికంగా తనిఖీ చేయగా అక్కడ ఇళ్లలో నుండి సేకరించిన చెత్తను బహిరంగంగా కాల్చి చేస్తున్న దృశ్యం కనిపించింది.

వైకుంటధ్నామలోని బోర్ మోటార్ నీరు నిరంతరంగా నడుచుచున్నదని గుర్తించారు , నర్సరీలోని మొక్కలు పూర్తిగా మొలకెత్తనందున , ఇట్టి విషయంలో పంచాయితీ కార్యదర్శి జ్యోత్స్న పూర్తి నిరక్ష్య ధోరణి వహించినంధని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిపాలన వ్యవహారాలలో నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ కార్యదర్శికి షోకాజు నోటీసు జారీ చేశారు. ఇట్టి లోపాలను రెండు రోజులలో సరి చేయాలని ఆదేశించారు. నిరక్ష్యం వహించిన సర్పంచ్ కత్తుల సుభాష్, మండల పంచాయితీ అధికారి రమేష్ కు కూడా నోటీసు జారీ చేశారు. గ్రామ పరిపాలన వ్యవహారాలలో ఎవరు నిరక్ష్యంగా వ్యవహరించిన సహించేది లేదని సురేష్



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిని సన్మానిస్తున్న నూతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు.

## నిబంధనల మేరకే అక్రిడిటేషన్లు

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నూతనంగా ఎన్నికైన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జీవో 252కు అనుగుణంగా అక్రిడిటేషన్ ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో చర్చించి ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ఆయన కొనియాడారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీపీఆర్ఓ బాలేశ్వరి, కమిటీ సభ్యులు కె.శ్రీకాంత్ రెడ్డి, ఉప్పరి శేఖర్ సాగర్, సయ్యద్ ఇక్రముల్లా హుస్సైని, అన్నవరపు శేఖర్ బాబు, మహ్మద్ సిరాజ్, గంజి ప్రదీప్ కుమార్, సిహెచ్.రాంరెడ్డి, ఎం.శ్రీనివాస్, యు.శివ కుమార్, రొయ్యల రాజు, ఏఈఐఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**మొయినాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ జబీనాబేగం**

**భాస్కర మెడికల్ కళాశాలలో సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్టుపై అవగాహన కార్యక్రమం**




**మొయినాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొయినాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ జబీనా బేగం పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణలో భాగంగా చైల్డ్ సేఫ్టీ వీక్ అవగాహన కార్యక్రమం మూడవ రోజు బుధవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని భాస్కర మెడికల్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ సోనియా దర్శన్, మొయినాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ జబీనా బేగంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ జబీనా బేగం మాట్లాడుతూ.. కొత్త పద్ధతుల ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, ఇలాంటి సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. అనుమానితులు ఫోన్ లకు పంపించే మెసేజ్, లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని అన్నారు. అనుమానిత వ్యక్తులు ఎవరికైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్, ఓటీపీ నెంబర్లు అడిగితే చెప్పవద్దన్నారు. సైబర్ నేరాలల్లో డిజిటల్ అరెస్టు అత్యంత ప్రమాదకరమైన సైబర్ నేరమన్నారు. మోసగాళ్లు సీబీఐ ఎన్ఫోర్స్మెంట్, ఆదాయపు పన్ను అధికారులమని నమ్మించి వాట్సాప్ ద్వారా వీడియో కాల్ చేస్తారన్నారు. మొబైల్ నెంబర్, ఆధార్ కార్డు ఐడీలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు లింక్ అయ్యాయని భయపెడతారని, అలాంటి అనుమానితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు ఎవరైనా గురైతే వెంటనే 1903 లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భాస్కర మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రావు, రిటైర్డ్ డిఎస్పి యాదయ్య, ఏసీడీపీవో హర్షవర్ధిని, ఎంపీవో, టీఎంసీ, ఐసీడీఎస్ సూపర్వైజర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అన్ని రకాలుగా ప్రభుత్వం మద్దతు

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**మొక్కజొన్న మద్దతు ధర రూ.2400**

**వరి మొదటి రకం రూ.2389**

**వరి సాధారణ రకం రూ.2369**



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** అన్నదాతకు అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలిగినా తీర్చేందుకు సిద్ధంగా ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్నకు రూ.2400 ప్రకటించిందని వెల్లడించారు. అదేవిధంగా వరి మొదటి రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 రూపాయలు చెల్లిస్తుందని వెల్లడించారు. ప్రైవేటు సంస్థల వద్దకు వెళ్లి మోసపోకుండా రైతులు ప్రభుత్వం ద్వారానే వరిని కొనుగోలు చేయాలని సూచించారు. ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా తన దృష్టికి వస్తే ఇబ్బందులు నివారిస్తానని వెల్లడించారు. వ్యవసాయ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వారికి అన్ని విధాలా సహకరించాలని సూచించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, డైరెక్టర్లు కరుణాకర్, కొత్ర రవి, జానంపేట సురేష్, మాజీ జెడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి, భరత్ లావోటి, సందీప్ కుమార్, ఏఎంసీ అధికారి శ్రీనివాస్, ఏవో నిశాంత్ కుమార్, ఏ ఈ లు తేజ్ కుమార్, గోవర్ధన్, పిఎసిఎస్ కార్యదర్శ రఘునందన్, కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన మోమిన్‌పేట ఆర్యవైశ్య సంఘం



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి జయంతి పూజా వేడుకలు, ఇంటర్‌మీడియెట్ మొదటి సంవత్సరంలో రాష్టంలో మూడవ ర్యాంకు మార్కులతో విజయం సాధించిన కోట్ర సమీక్ష.

**మోమిన్‌పేట్, ఏప్రిల్ 29. ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో జరుపుకునే శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మోమిన్‌పేట్ ఆర్యవైశ్య సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రాష్ట్ర పండుగగా ప్రకటించిన శుభసంధర్భంగా మోమిన్‌పేట మండల కేంద్రంలో శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో ఆర్యవైశ్య మహిళా సంఘం, యువజన సంఘాలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి వారి వారి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి జయంతి వేడుకల అనంతరం మోమిన్‌పేట్ నివాసి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు కోట్ర రామకృష్ణ (కిట్టు) కూతురు కోట్ర సమీక్ష, ఎన్టీఆర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ మొయినాబాద్ లో ఇంటర్‌మిడియెట్ మొదటి సంవత్సరం (2025-26) తెలంగాణ రాష్ట్రంలో 3వ,మూడవ ర్యాంకు సాదించినందుకు ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో సమీక్ష ను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కోట్ర శ్రీనివాస్ గుప్త, ముఖ్య అతిధిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసిఎంఎస్ మాజీ చైర్మెన్ నర్సింలు గుప్త, బోమెర్ల శ్రీనివాస్ గుప్త, కోట్ర క్రిష్ణమూర్తి గుప్త, ప్రసాద్ గుప్త, సీతారాం గుప్త, రామకోటి గుప్త, యాదగిరి గుప్త, చక్రవర్తి, గురుచరణం గుప్త, ప్రభులింగం గుప్త, సుధాకర్ గుప్త, బి.వేణుగోపాల్ గుప్త, సతీష్ గుప్త, సంగమేశ్వర్ గుప్త, విశ్వం, కృష్ణ, మురళి, ప్రశాంత్, సుధాకర్ గుప్త లు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ ఆలయ ప్రారంభం



**దుద్యాల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హకీంపేట్ లో పునర్నిర్మితమైన హనుమాన్ ఆలయ ప్రారంభ కార్యక్రమాలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. బుధవారం నాడు అవాహిత పూజలు, నవగ్రహ హోమం, జలాధివాసం హోమములు, మంటప హోమములు, ధాన్యాధివాసం, హారతి, మంత్రపుష్పం, విగ్రహాలకు మహాస్నాపనం, పర్యాయ హోమాలు, పుష్పాదివాసం, షయ్యాదివాసం, చతుర్విత సేవ, పారాయణ హారతి, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. డోలు వాయిద్యాలు, కోలాటం, డప్పుల దరువులతో భక్తుల కోలాహాలంతో నూతన విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. హోమ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ రవీంద్ర నరసింహారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆర్డివో కర్ర అనిత, తహసిల్దార్ కిషన్ లు ఆలయ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని హోమ కార్యక్రమాలను తిలకించారు. హకీంపేట్ గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నేడు విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.




మేడ్చల్‌లో అవగాహన కల్పిస్తున్న భరోసా టీం సభ్యులు

## సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి

**మేడ్చల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మేడ్చల్ భరోసా టీమ్ ఆధ్వర్యంలో సామాజిక సమస్యలపై ప్రజలకు చైతన్యం కల్పించేందుకు గాను బుధవారం పట్టణంలోని మూడు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్‌లోని జీహెచ్‌ఎంసీ కార్యాలయం, మేడ్చల్ బస్ స్టాండ్, ట్రైల్ బ్లేజర్స్ జాస్మిన్ హోమ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భరోసా టీమ్ సభ్యులు పితృస్వామ్య వ్యవస్థ, మహిళలపై ద్వేష భావన, మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, కార్మిక అక్రమ రవాణా, ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక దాడులు వంటి కీలక అంశాలపై వివరించారు. ఈ సమస్యలు అరికట్టడంలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని, బాలలపై జరిగే లైంగిక నేరాలకు కఠిన శిక్షలు ఉంటాయని, బాధితులు ఎలాంటి భయాలు లేకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే ఇలాంటి నేరాలను అరికట్టగలమని భరోసా టీమ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ అడ్మిన్ కల్యాణి, లీగల్ కౌన్సిలర్ రోజా, సపోర్ట్ పర్సన్స్ మౌనిక, సమీనా మౌనిక, స్వప్న, ఏఎన్‌ఎమ్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## నార్కొటిక్, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**మేడ్చల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** నార్కొటిక్, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఈగల్ పోలీసు విభాగం సూపరెండెంట్ పి సీతారాం అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో మాదకద్రవ్యాల క్రయ విక్రయాలు, వినియోగాన్ని నివారించడమే లక్ష్యంగా పని చేస్తున్న ఈగల్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో ఎల్లంపేట మున్సిపల్ పరిధి ఘనపూర్ గ్రామంలోని మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆవరణలో నార్కొటిక్స్, సైబర్ సెక్యూరిటీ, మహిళా రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్న విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తు పెట్టుకొని నార్కొటిక్స్ వినియోగమే కాకుండా వాటిని విక్రయించే వారికి దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా వీటిని కలిగి ఉండి పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నానాటికీ పెరిగిపోతున్న సైబర్ మోసాల పట్ల సరైన అవగాహన పెంపొందించుకోవాలని, సరియైన అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటి భారిన పడకుండా ఉంటామని సూచించారు. తెలంగాణా ప్రభుత్వం మహిళల రక్షణ కోసం ఎన్నో చర్యలు తీసుకుంటున్నదని, విద్యార్థినులు కూడా తమ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసు శాఖను సంప్రదించాలని తెలిపారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈగల్ పోలీసు విభాగం సూపరెండెంట్ పి సీతారాం

ఈ కార్యక్రమంలో ఈగల్ పోలీసు విభాగం డిప్యూటీ సూపరెండెంట్ సైదులు, సీఐ శ్రీనివాస రావు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ దేవేంద్ర సింగ్ నేగి, వైస్ ప్రిన్సిపల్ శైలేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో సైబర్‌క్రైమ్‌పై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ కనకయ్య

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని పోచారం ఐటి కారిడార్ ఇన్‌స్పెక్టర్ కనకయ్యగౌడ్, జిల్లా సంక్షేమ అధికారి శారదలు పేర్కొన్నారు. ఎంఎంసి ఘట్‌కేసర్ డివిజన్ ఆగాపే హోమ్‌లో బుధవారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సైబర్‌క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలలో భాగంగా నిర్వహించిన పోలీసు, సంక్షేమ శాఖల అధికారులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం సేకరించి బ్యాంకుల ఖాతాల నుంచి డబ్బులు దోచుకుంటున్నారని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ మోసం జరుగగానే వెంటనే సైబర్ క్రైమ్ విభాగం అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. డిజిటల్ సేవలఉ ఉపయోగించే ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండటం ద్వారానే ఇలాంటి నేరాలను నివారించవచ్చని తెలిపారు. సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1903పై అవగాహన కల్పించి సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అనర్ధాలపై వివరించారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ నాయబ్ తహశీల్దార్ సి.చంద్రశేఖర్, నారపల్లి మెడికల్ అధికారి భాగ్యశ్రీ, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం, ఎస్ఐ శివకృష్ణ, అగాపే హోం జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రావు, జిల్లా బాలల సంరక్షన విభాగం సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, హోమ్ పిల్లలు పాల్గొన్నారు.

## సహజ సంఘటనలతో కథాసాహిత్యాన్ని సృజించాలి : డా. నామోజు బాలాచారి

**రవీంద్రభారతి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** కథలు వ్రాయాలం టే ముందుగా రచయితలుగా ఎదగాలన్న తస్సంకల్పం ఉండాలని, రచయితలు తమ చుట్టుపక్కల జరుగుతున్న సంఘటనలనే వస్తువుగా తీసుకుని కథాసాహిత్యాన్ని సృజిస్తే పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి అన్నా రు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో బాలాచారి నేతృత్వంలో ఒక్కరోజు కథాకార్యశాల సుసంపన్నమైంది. ఈ సదస్సులో కథలు ఎలా వ్రాయాలి? కథా నిర్మాణ పద్ధతులు, కవులు కథావస్తువు ఎలా ఎంచు కోవాలి, శిల్సం, భాష లాంటి వివిధ అంశాలపై ప్రముఖ కథకులు పెద్దింటి అశోక్‌కుమార్, స్వర్ణ కిలారి, బి.వి. ఎన్.స్వామి తదితర వక్తలు తగిన సూచనలు, మెళకువలు తెలియజేశారు. ఏ కథకునికైనా పరిశీలన శక్తి ముఖ్యమని, పరిశీల ఉంటే మన చుట్టుపక్కలనే కథలకు వస్తువులు ఉంటా యని పెద్దింటి అశోక్‌కుమార్ అన్నారు. కథకు పాత్ర, పాత్ర పోషణ, భాష,శిల్పం, శైలి ముఖ్యమని, అన్నింటికీమించి ప్రారంభంలోనే కథ పాఠకుడిని చదివింపజేశాలా ఉండాలని, ఏ సన్నివేశమైనా సంభాషణలతో మొదలుపెండితే కథను చది వింపజేసే బలం ఎక్కువ ఉంటుందని, సందర్భాన్నిబట్టి కొన్ని కథలలో మలుపులు ఉండాలని బివిఎన్.స్వామి సూచించారు. కథకు కావలసిన అభివ్యక్తీకరణ గురించి వివిధ రచయితల కథ ల్లోని అనేక సందర్భాలను వ్యక్తపరుస్తూ స్వర్ణకిలారి కథామె లకువలు తెలిపారు.



పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న ఎంఎంసి కమీషనర్ వినయ్ క్రిష్ణారెడ్డి

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కీసర, ఏప్రిల్29, ప్రభాతవార్త:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ వినయ్ క్రిష్ణారెడ్డి అన్నారు. బుధవారం కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని నర్సయ్య కాలనీ, ఎంఎల్ఆర్ కాలనీ, చంద్రపురి కాలనీ, కార్మిక నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. వీధి దీపాల సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కీసర సర్కిల్ డిప్యూటీ కమీషనర్ వసంత, దమ్మాయిగూడ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను తొలగించండి

**కాంగ్రెస్ పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి గిరిధర్ యాదవ్**

**కేశంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

డివైడర్‌ను తొలగించండి మరో ప్రాణం పోకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి గిరిధర్ యాదవ్ అన్నారు. బుధవారం కేశంపేట మండల పరిధిలోని ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో ప్రధాన రోడ్డుపై ఉన్న డివైడర్‌ను వెంటనే తొలి గించాలి. చిన్న రోడ్డుపై డివైడర్ వేయడం అనాలోచిత నిర్ణయం. గతంలో ఇక్కడ ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టిం చుకోవడం లేదన్నారు. గతంలో కూడా కొందుర్గు మండలం లాల్పాడుకు చెందిన ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో ఇక్కడే మరణించ డం జరిగిందని. షాద్ నగర్ నుంచి మక్తమాదారం వరకు వేసిన ఈ రోడ్డు ఎక్కడా కూడా డివైడర్ లేదన్నారు, కానీ ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో ఎందుకు వేశారు. అది కారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రమాదాలకు కారణం అవుతున్న డివైడర్‌ను వెంటనే తొలగించాలని ఆయన కోరారు.

## ఆర్టీసిబస్సు ఢీకొని మహిళ వృద్ధురాలు మృతి

**కేశంపేట ,ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని ఏ క్లాస్ ఖాన్ పేట గ్రామంలో ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళా వృద్ధురాలు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. బుధవారం ఉదయం సుమారు 09:20 గంటల ప్రాంతంలో ఎక్లాస్ ఖాన్‌పేట్ గ్రామ ముఖ్య కూడలిలో ఈ ఘటన చోటుచేసు కుంది. కేశంపేట ఎస్సై రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన టేకుమల్ల సత్తెమ్మ వయసు 75 రోడ్డు దాటుతున్న సమయంలో సంగెం వైపు నుండి కేశంపేట వైపు వెళ్తున్న మహేశ్వ రం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టిజి 09 జెడ్ 0245) ఢీకొట్టిం ది. ఈ ప్రమాదంలో ఆమె తలకు బలమైన తీవ్ర గాయాలు కావడం తో ఘటన స్థలంలోనే మృతి చెందింది. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ గడిగే అశోక్ (47), నివాసం మహేశ్వరం మండలం దిల్వార్‌గూడ గ్రామంగా గుర్తించారు. సత్తెమ్మ కుమారుడు టేకులపల్లి జంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సాయం

**-అభినందనలు తెలిపిన గ్రామస్తులు**

**కేశంపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కుట్టుమిషన్లు అందజేసి తన గొప్ప మన సును చాటుకున్నాడు. కేశంపేట మండల పరిధిలోని లేమా మిడి గ్రామానికి చెందిన టింగార్ కారి నారంజీ జ్ఞాపకార్థం వారి కుమారుడు టింగెర్ కారి జాంగిర్ గత మూడు సంవత్సరాల నుండి నిరుపేద యువతులకు పెళ్లి కానుకగా ఉచితంగా కుట్టుమిషన్లను అందజేస్తుండడం పట్ల గ్రామస్తులు అభినందించారు. బుధవారం గ్రామానికి చెందిన దప్పు స్వప్న పెళ్లి విజయం కాగా పెళ్లి కానుకగా కుట్టు మిషన్ అందజేశారు. మరణించిన తండ్రి జ్ఞాపకార్థం జహంగీర్ చేస్తున్న సేవలను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిం చారు. ఇకపై మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దప్పు లక్ష్మయ్య కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పెళ్లికి సాయం చేస్తున్న టింగెర్ కారి జాంగిర్

## కేశంపేటలో జెండర్ రిసోర్టు సెంటర్ ప్రారంభం

**కేశంపేట్, ఏప్రిల్ 29 ,ప్రభాతవార్త :**

కేశంపేట మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనం ఆవరణలో బుధవారం ఉచిత కుటుంబ సలహా కేంద్రం (జెండర్ రిసోర్ట్ సెంటర్ ను) మండల మహిళా సమైక్య అధ్యక్షురాలుతో కలిసి ప్రారంభించినట్లు ఏపీఎం కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎం కవిత మాట్లాడుతూ. కుటుంబ సమస్యల, వివాదాలు, వ్యక్తిగత ఒత్తిళ్లు, వంటి విషయాలను ప్రజలకు ఉచితంగా మార్గదర్శకాలు చేసి కౌన్సిలింగ్ అందించడానికి ఈ ఈ న్యాయ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, మండల పరిధిలోని గ్రామాలలో ప్రజలకు కుటుంబాలలో కలహాలు తగ్గించి శాంతియుత పరస్పర అవగాహన పెంచడం జరుగుతుందని ఆమె అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఈ సెంటర్లు మూడు ఉన్నాయని అందులో ఒకటి మన కేశంపేట కు రావడం గొప్ప విషయమని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మండల పరిధిలోని మహిళలు ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న సెంటర్‌కు వచ్చి తమ సమస్య లను పరిష్కరించుకోవాలని అనుభవాజ్ఞులైన నిపుణులచే ఈ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఆర్ పి డైరెక్టర్ లింగం గౌడ్, జిల్లా ఏపీఎం యాదగిరి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, కార్యదర్శి గీత, మండల జెండర్ కమిటీ సభ్యులు కరీమా బేగం మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



ఉచిత కుటుంబ సలహా కేంద్రం ప్రారంభిస్తున్న ఏపీఎం కవిత,తదితరులు

## టిబి పరీక్షలకు అందుబాటులోకి అధునిక యంత్రం

**డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ రవీంద్రయాదవ్**

**కొడంగల్,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:**

టీబీ వ్యాధిని గుర్తించడానికి స్దానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రూనాట్ నూతన అధునిక యంత్రం అందుబాటులోకి వచ్చినట్లు టీబీ ప్రోగ్రాం అధికారి డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ టీబీ పరీక్షలు నిర్వమించుకోవడానికి తాండూర్, జిల్లా కేంద్రం వికారాబాద్‌తో పాటు హైద్రాబాద్లఓని నిమ్స్ తదితర ఆసుపత్రులకు తకలివెళ్ళాల్సి వచ్చేదని పేర్కొన్నారు. సాధారణ పద్దతి ద్వారా టీబీ పరీక్షలు నిర్వహించడం వల్ల పరీక్షల రిపోర్టులు వచ్చేందుకు ఆలస్యం అమ్యేదని, దాంతో చికిత్సలు నిర్వహించుకోవడం కూడా ఆలస్యం అయ్యేదని తెలిపారు. అలాగే నిర్వహించన పరీక్షల్లో కూడా ప్రాధమిక స్దాయిలో ఉన్న వ్యాధిని గుర్తించడం కూడ కష్టంగా ఉండేదని తెలిపారు. ప్రైవేట్‌లో పరీక్షలు నిర్వమిచుకుంటే రూ.1500 నుండి రూ.1800లు ఖర్చు చేసుకోవాల్సి వచ్చేదన్నారు. వీటన్నింటిని అధిగమించే విధంగా కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం ఏర్పాటు చేసిన ట్రూనాట్ పరికరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరికరంతో రోజువారిగా 16మందికి పరీక్షలు చేసే అవకాశం ఉందన్నారు. అంతేగాక ప్రాధమిక స్దాయిలో ఉన్న వ్యాధిని కూడా గుర్తించడం సులభమైనట్లు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని టీబీ బారినుండి కాపాడుకోవాలని సూచించారు. పరికరం ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేసిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓకు స్దానికులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## పది'లో మెరిసిన దుద్యాల్ విద్యార్థులు

**దుద్యాల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పదవ తరగతి ఫలితాల్లో మండల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. జడ్పీహెచ్ఎస్ దుద్యాల్ నుండి 67 మందికి గాను 55, హకీంపేట్ నుండి 62 మందికి గాను 59, కుదురుమళ్ళ నుండి 34 మందికి 34, కేజీబీవీ చెట్టుపల్లి నుండి 51 మందికి గాను 49 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 214 మంది పరీక్షలు రాసి 197 మంది (92 ) విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. మండల టాపర్ గా జడ్పీహెచ్ఎస్ దుద్యాల్ విద్యార్థిని రాథోడ్ మోనిక 557 మార్కులు, రెండవ స్థానంలో ఇదే పాఠశాలకు చెందిన ఈ. రాజేష్ 542, చెట్టుపల్లి తండా కేజీబీవీ విద్యార్థి 537 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో...**

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 29,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయి. మండలంలో 323 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాశారు. ఇందులో 311మంది విద్యార్థులు ఉత్తీర్ణితలైనట్లు మండల విద్యాధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌదరిగూడకు చెందిన శివలీల 600మార్కులకు గాను 560మార్కులు సాదించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారు.. అదే పాఠశాలకు చెందిన నవీన్‌గౌడ్ 600మార్కులకు 550మార్కులు సాదించి రెంవ స్థానంలో నిలిచినట్లు పెర్కోన్నారు.

**టెన్త్ క్లాస్‌లో మండల టాపర్.. ఐశ్వర్య**

**కొందుర్గు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 564 మార్కులు సాధించిన కుమారి.పురుగుల ఐశ్వర్య మండల టాపరుగా నిలిచింది. స్థానిక గీతాంజలి ఉన్నత పాఠశాలలో చదివిన పురుగుల ఐశ్వర్య 564,గండేటి దీక్షి త 561,కుమ్మరి కీర్తన 555 మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజ్ తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన మణి తేజ కు 546 మార్కులు, సురేష్ కు 523 గౌతమికి 521 మోనికకు 509, గణేష్ 500 మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. గోపినాథ్ తెలిపారు. ఈ పాఠశాలలో 89 రిజల్ట్ వచ్చినట్లు ఆయన చెప్పారు.

**– కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా 92 శాతం ఉత్తీర్ణత**

**– బాలికలదే అగ్రస్థానం..**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**

పదో తరగతి ఫలితాల వేటలో ప్రభుత్వ పాఠశాలలు విజయకేతనం ఎగురవేశాయి. "సర్కారీ బడి.. చదువుల గుడి" అన్న నినాదాన్ని అక్షరాలా నిజం చేస్తూ ఇబ్రహీంపట్నం మండలంలోని విద్యార్థులు అద్భుత ప్రతిభ కనభరిచారు. ప్రైవేటు విద్యాసంస్థల ఆర్భాటాలను, భారీ ప్రకటనలను వెనక్కి నెట్టి సామాన్య పేద విద్యార్థులు అసాధారణ ఫలితాలను సాధించి ప్రజల్లో ప్రభుత్వ బడులపై ఉన్న అపోహలకు సరికొత్త చర్చకు తెరలేపారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు సమిష్టిగా 92 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే మేటిగా నిలిచాయి.

**శత శాతం ఫలితాలతో మూడు బడులు క్లీన్ స్వీప్..**

ఈ ఏడాది ఫలితాల్లో మండలంలోని మూడు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించాయి. ముఖ్యంగా నల్లకంచలోని బాలికల గురుకులం, నగన్‌పల్లి, పోచారం ప్రభుత్వ పాఠశాలలు ఈ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాయి. పరీక్షలకు హాజరైన ప్రతి విద్యార్థిని విజయతీరాలకు చేర్చడంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పడిన కష్టం ఫలితాల రూపంలో స్పష్టంగా కనిపిస్తోంది. నగన్‌పల్లి, పోచారం వంటి గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా అందరూ ఉత్తీర్ణులు కావడంతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

**బాలికలదే పైచేయి..**

పది ఫలితాల్లో బాలికలు మరోసారి తమ ఆధిపత్యాన్ని నిరూపించుకున్నారు. నల్లకంచ బాలికల గురుకులానికి చెందిన కె. మేఘన ఏకంగా 583 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన మరో ఇద్దరు విద్యార్థినీలు అక్షర 578, మమత 576 మార్కులు సాధించారు. ఆమెతో పాటు ఇబ్రహీంపట్నం బాలికల పాఠశాల విద్యార్థిని టి. వైష్ణవి 575 మార్కులు, కే. వైష్ణవి 567 మార్కులు, నగన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ ఐ. ప్రణీత 567 మార్కుల భారీ స్కోర్లను నమోదు చేశారు. బాలుర విభాగంలో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల విద్యార్థి శ్రీకర్ 573, యం.రాంచరణ్ 570 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బాలుర శక్తిని చాటారు.

**సమిష్టి కృషికి దక్కిన ఫలితం**

గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న ప్రత్యేక బోధనా పద్ధతులే ఈ అద్భుత విజయానికి కారణమని విద్యాశాఖ అధికారులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల కోసం నిర్వహించిన స్పెషల్ క్లాసులు, నిరంతర పర్యవేక్షణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. ఇబ్రహీంపట్నం సోషల్ వెల్ఫేర్ పాఠశాల 97%, మంగళ్‌పల్లి పటేల్‌గూడ, కొంగరకలాన్ పాఠశాలలు 96%, ఇబ్రహీంపట్నం ట్రైబల్ వెల్ఫేర్, ఎలిమినేడు ప్రభుత్వ పాఠశాలలు 95% భారీ ఉత్తీర్ణతతో ప్రైవేటు స్కూళ్లకు గట్టి పోటీనిచ్చాయి.

**మెరిసిన కస్తూర్బి విద్యార్థులు**

**కేశంపేట,ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం బుధవారం రెండు గంటలకు విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డ కస్తూరిబా పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు. కస్తూరిబా పాఠశాలలో 64 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 63 మంది విద్యార్థులు పాసయ్యారని అందులో 98.4 పాస్ అయ్యారని 600 మార్కులకు గాను జె మీనాక్షి 524 / 600 వి పూజ 509 / 600 సింధు 504/600 లా మార్కులతో విజయం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.

**పదిలో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు**

**ఆమనగల్లు, ఏప్రిల్29, ప్రభాతవార్త:** పదవతరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో ఆమనగల్లు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని హిమబిందు సత్తా చాటారు. 562 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. అలాగే మరో 6గురు విద్యార్థినులు ఎస్.నందిని 521, బి. శ్రీవల్లి 518, టి. మీన 513, చైత్రిక 504, సోని 500 మార్కులతో రాణించారు. 111 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 98 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మీ మాట్లాడుతూ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రతిఏడాది లాగే ఈఏడాది కూడా మంచి ఫలితాలు సాధించామని, ప్రైవేటుకు దీటుగా అత్యధిక మార్కులు సాధించామని హర్షం వ్యక్తం చేశారు.

**గురుకులాల్లో సత్తా చాటిన విద్యార్థులు.....**

తెలంగాణ గురుకుల వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆమనగల్లు (షాబాద్) పాఠశాల విద్యార్థులు పది వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. 600 మార్కులకు గాను విద్యార్థిని జె. మంజుల టాపర్‌గా నిలిచింది. అలాగే ఈ.ఇందు 561, ట్రిప్పిచెట్టి అర్చన 560, జె. భార్గవి 559, టి. మైబులు 558, జి, అంకిత, 546, కె. శ్రావణి 541, డి. ఐశ్వర్య 540 సాధించారు. పాఠశాల నుండి 75 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించి 100శాతం నమోదును సాధించారు. ఇందులో 31 మంది విద్యార్థినులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. ఈమేరకు పాఠశాల ప్రిన్సిపాల్ వినోల విజయం సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

గురుకుల పాఠశాలలో చదివిన రామావత్ విక్రమ్ 563 బి వర్షిత్ 54 4, వి చైతన్య 541 మార్కు లు సాధించినట్లు ప్రిన్సిపల్ మమ్మద్ కురషీద్ తెలిపారు. ఇంకా 15 మంది విద్యార్థులు 500 పైగా మార్పులు సాధించినట్లు ఆయన వివరించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో పెంటల దీక్షి త 557, నంబూరి హాసిని 543, కే అక్షి త 540 మార్కులు సాధించారు. ఉన్నత పాఠశాలలో ఎం ప్రశాంత్ 503, జీ. నికిత 488, బి శిల్ప 476 మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అలాగే ఆక్స్ఫర్డ్ ఉన్నత పాఠశాలలో కే స్రవంతి 560, కే శ్రీనాథ్ 546, కే హర్షవర్ధన్ 540 మార్బుల్ సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోసెఫ్ తెలిపారు. మండలంలో 94. 5 ఉత్తీర్ణత. సాధించిన ట్లు మండల విద్య అధికారిని గాయత్రి దేవి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 563 మార్కులు సాధించి మండల టాపరుగా గురుకుల పాఠశాలకు చదివిన రామావత్ విక్రమ్ నిలిచినట్లు ఎంఈఓ తెలిపారు. అలాగే ప్రైవేట్ పాఠశాల అయినా న్యూ గీతాంజలి లో చదివిన పురుగుల ఐశ్వర్య 564 మార్కులు సాధించి ప్రైవేట్ పాఠశాల టాపరు గా నిలిచిందని ఆమె వివరించారు. పదిలో మండల టాపలుగా నిలిచిన విద్యార్థులకు అలాగే

# అక్షర 'పది'లం.. సర్కారీ బడుల ప్రభంజనం!

ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మండల ప్రజలు అభినందించారు. కందుకూరు బాలికల ఉన్నత పాఠశాలలో వైష్ణవి 565 మార్కులు అత్యధికం

**మండల టాపర్‌గా కడప ఫణీంద్ర**

**పెద్దేముల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల టాపర్‌గా కడప ఫణీంద్ర నిలిచారు. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో పెద్దేముల్ మండలం మంబాపూర్ జ్యోతిబాపూలే పాఠశాలకు చెందిన విద్యార్థి టాపర్‌గా కడప ఫణీంద్ర 569 మార్కులు, ద్వితియ స్థానంలో మారెపల్లి జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఎన్.నిహారిక 566 మార్కులు, తృతియ స్థానంలో మంబాపూర్ జడ్‌పిహెచ్ఎస్‌కు చెందిన రాధిక 547 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాదికారి నర్సింగ్‌రావు మాట్లాడుతూ పెద్దేముల్ మండలంలో మొత్తము 566 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా, అందులో 498 మంది పాసై 88 శాతము ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. అందుకు మండలంలో ఈ సారి ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి కృషిచేసిన అన్ని పాఠశాలల ప్రధానోపాద్యాయులందరికి విద్యాశాఖ పక్షాన, తన తరపున ధన్యవాదాలు తెలిపారు.

**మండల టాపర్‌గా దీపికా బెహరా**

**ధారూర్, ఏప్రిల్ 29,ప్రభాత వార్త:** పదవ తరగతి ఫలితాల్లో ధారూర్ మండల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి తమ పాఠశాలలకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని మండల విద్యాధికారి చెన్నయ్య తెలిపారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ధారూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దీపికా బెహరా 566 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఇదే పాఠశాలకు చెందిన శ్రీ చరణ్ 562 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తరిగోపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి. ప్రసన్న 540 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రతిభ చాటగా, కెరెల్లి మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన కే. శ్రావణి 537 మార్కులు, డి. వైష్ణవి 535 మార్కులతో ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన జి. స్నేహ 534 మార్కులు, నాగారం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన మెహ్వీన్ నీజ్ 532 మార్కులు సాధించి సత్తా చాటారు. కుక్కింద జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని కే. మోనిక 527 మార్కులతో తన ప్రతిభను చాటుకుంది. అలాగే ధారూర్ బాలికల పాఠశాలకు చెందిన అనురాధ 501 మార్కులు, మోమిన్ కలాన్ పాఠశాలకు చెందిన కే. మాధురి 487 మార్కులు, నాగసముందర్, కెరెల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు బి. అక్షయ, కావలి సాత్విక్ చెరో 468 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు నమోదు చేశారని ఆయన వెల్లడించారు.

**పదిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రథమం**

**యాచారం ,ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పదవ తరగతి విద్యార్థులు యాచారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రథమ స్థానం లభించడం హర్షించదగ్గ విషయం. బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాలలో యాచారం మండలంలోని పి.ఎం.శ్రీ జెడ్పీహెచ్ఎస్ నందివనపర్తి పాఠశాల విద్యార్థులు ఈ సంవత్సరపు పరీక్షల్లో విశిష్ట ఫలితాలను సాధించి పాఠశాలకే కాకుండా మండలానికి ఆదర్శంగా నిలిచారు. ముఖ్యంగా, మొదటి రెండు స్థానాలను సాధించిన విద్యార్థులు మండల స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించడం విశేషంగా మారింది. మొదటి స్థానం సాధించిన కావలి దివ్య 570 మార్కులతో మండలంలో ప్రథమంగా నిలిచారు. రెండవ స్థానం సాధించిన జపాల మనిషా 567 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం పొందారు. ఇతర విద్యార్థులు కూడా మంచి ప్రతిభ కనబరిచారు3వ స్థానం: ఆర్. దివ్య 545 మార్కులు, 4వ స్థానం జి. శ్రావణి 540 మార్కుల, 5వ స్థానం పృథ్వి 534 మార్కులు, 6వ స్థానం ఎస్. కీర్తన 525 మార్కులు, 7వ స్థానం ఎన్. శృతి 519 మార్కులు, 8వ స్థానం భార్గవి 511 మార్కులు, 9వ స్థానం జి. శరణ్య 510 మార్కులు, 10వ స్థానం ముదావత్ గణేష్ 507 మార్కులు, 11వ స్థానం ఈ. సృజ 496 మార్కులు, 12వ స్థానం: ఎన్. స్పందన 494 మార్కులు ప్రభుత్వ పాఠశాలలో విజయానికి పాఠశాల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించారు.

**జిల్లా ప్రథమ స్థానంతో మెరిసిన అమీనా**

**కేశంపేటలో ఘన సన్మానం**

**కేశంపేట ఏప్రిల్ 29 ప్రభాతవార్త :**

కేశంపేట జిల్లా ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థిని అమీనా పదవ తరగతి ఫలితాల్లో 581 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష్ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు అమీనా ను ఘనంగా సన్మానించి అభినందించారు. అమీనా సాధించిన ఈ విశేష విజయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆమె కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంతోష్ శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ "గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన అమీనా భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు గంజాయి దశరథ, తలసాని పవన్ కుమార్ రెడ్డి, కడియాల అంజయ్య, మహేష్, యాదయ్య, పిల్లి అమరేష్, రజాక్, నాజియా పాల్గొని అమీనా కు శుభాకాంక్షలు తెలిపారు.

**పూడూరు మండలం 93శాతం ఉత్తీర్ణత**

**ండల టాపర్‌గా : జశ్వంత్**

**పూడూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పూడూరు మండలంలో 93శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందినట్లు మండల విద్యాధికారి సాయిరెడ్డి తెలిపారు. మండల టాపర్‌గా కంకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న తెలుగు జశ్వంత్ 546 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. తెలంగాణ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న పసుపుల మారుతి 533 మార్కుల సాదించి రెండవ టాపర్‌గా నిలిచారు. కేజీబీవీ పూడూరులో చదువుతున్న కే సుష్మ 532 మార్కులు సాధించి మూడవ టాపర్‌గా నిలిచారు. తెలంగాణ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న కొండపల్లి మేఘన 530 మార్కులు సాధించి నాలుగవ టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు వివరించారు.

**ఔరా అనిపించిన గురుకుల అమ్మాయిలు**

**నూటికి నూరు శాతం ఫలితాలతో కమ్మదనం అమ్మాయిల సరికొత్త రికార్డు**

**పదవ తరగతి ఫలితాలపై ప్రిన్సిపాల్ శారద హర్షం.**

**షాద్‌నగర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** మరోసారి కమ్మదనం సాంఘిక సంక్షేమ గురుకుల అమ్మాయిల హవా కొనసాగించారు. ఎవరికి సాధ్యం కానీ ఫలితాలతో సరికొత్త చరిత్ర సృష్టించారనీ ప్రిన్సిపాల్ శారద తెలిపారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కమ్మదనం వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో గత కొన్ని సంవత్సరాలుగా లేని రిసల్ట్ ఈసారి 100 రిజల్ట్ సాధించారు అమ్మాయిల జైత్రయాత్ర కొనసాగించారు. పాఠశాలలో మొత్తం 80మంది విద్యార్థినిలు ఉండగా 80మంది అమ్మాయిలు మొదటిసారిగా మొత్తం పూర్తి ఫలితాలు సాధించి పట్టుబిగించారు. 80మంది అమ్మాయిలలో 43మంది అమ్మాయిలు 10/10 జీపీఏ ఉత్తీర్ణత సాధించారు. కాగా, జి.వైష్ణవి 570/600 పాఠశాల టాపర్ గా నిలిచారని ప్రిన్సిపాల్ తెలిపారు. కే. మహేశ్వరీ 564/600, టీ. శ్వేత 560/600, బి. సౌజన్య 559, కే. శృతి 557, పి.వెన్నెల 556 ప్రతిభ తో సరికొత్త చరిత్ర సృష్టించి ఔరా అనిపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శారద మాట్లాడుతు,,,విద్యార్థుల విజయానికి కేరాఫ్ అడ్రస్ కమ్మదనం గురుకుల అమ్మాయిలని అన్నారు. టీచర్ల కృషి, పట్టుదల, విద్యార్థినిలు కష్టపడి చదవడం వల్లనే ఫలితాలు రావడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రత్యేక తరగతులు, శ్రద్ధ ద్వారానే నూటికి నూరు శాతం ఫలితాలు సాధించామని సంతోషం వ్యక్తం చేశారు. మున్ముందు అమ్మయిలు మరిన్ని విజయాలు సాధించి, పాఠశాలలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు.

**వరుస విజయాలతో దూసుకుపోతున్న"కాకతీయ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్"**

**వరుస విజయాలతో దూసుకుపోతున్న ఏకైక నెం.1 పాఠశాల**

**విద్యార్థి తీగల యోష్ణ రెడ్డి 583/600**

**షాద్‌నగర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని కాకతీయ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగాఎస్.పీ నేత్ర చంద్రికా 575/ 600, వర్షిణి మూడెంపల్లి 558/ 600 నందిని కుమారి యాదవ్ 556/600 పల్లెమొని వైష్ణవి 553/600 అంకిత చరసియా 539/600 అభినవ్ కుమార్ 538/600పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో షాద్ నగర్ పట్టణంలోని కాకతీయ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ సంస్థ దూసుకుపోతుంది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో షాద్ నగర్ పట్టణంలో రెండో స్థానంలో నిలదొక్కుకున్నారు. పాఠశాల చెందిన ఆరుగురు విద్యార్థి తీగల యోష్ణ రెడ్డి 583/600 ్బ నేత్ర చంద్రికా 575/ 600, వర్షిణి మూడెంపల్లి 558/ 600 నందిని కుమారి యాదవ్ 556/600 పల్లెమొని వైష్ణవి 553/600 అంకిత చరసియా 539/600 అభినవ్ కుమార్ 538/600విద్యార్థినిలు మంచి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని కాకతీయ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపల్ సంయుక్త, పాఠశాల డైరెక్టర్ వంశీకృష్ణ, బాల త్రిపుర సుందరి తెలిపారు. మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని వారు పేర్కొన్నారు. షాద్ నగర్ పట్టణంలో వరుస విజయాలతో దూసుకుపోతూ నంబర్ వన్ గా నిలిచినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపారు.

**పదిలో మేడ్చల్ విద్యార్థుల ప్రతిభ**

**మేడ్చల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** పదో తరగతిలో మేడ్చల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఉత్తమంగా నిలిచారు. మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని వంగరి మీనాక్షీ 564 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. అదే విదంగా కిష్టాపూర్‌లోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలు బి కార్తిక 554 మార్కులతో ద్వితీయ స్థానం సాధించగా హర్షిత 545 తృతీయ స్థానంలో నిలిచింది. కాగా మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మునీరాబాద్ పాఠశాలలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదే విదంగా కిష్టాపూర్‌లోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల 99 శాతం, మేడ్చల్‌లోని బాలికల పాఠశాల, నూతన్‌కల్, శ్రీరంగవరం పాఠశాలలో 92 శాతం, గుండ్లపోచంపల్లి పాఠశాల 86 శాతం, డబిల్‌పూర్ పాఠశాల 84 శాతం, అత్వెల్లి, రావల్‌కోల్ పాఠశాల 82శాతం, పూడూర్, గౌడవెల్లి పాఠశాల 79 శాతం, రాజబొల్లారం పాఠశాల 74 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**దోమ మండల విజేత విద్యార్థిని ఫర్విన్**

**దోమ,ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** దోమ మండల పరిదిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతిలో పరిక్షలు వ్రాసిన విద్యార్థులు ప్రతిభ కనభరిచి ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఉత్తీర్నత సాదించారు. మండలంలోని కిష్టాపూర్ గ్రామము ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన షేక్‌ఫర్విన్ 575 మార్కులు సాదించి మండల టాపర్‌గా ఉత్తీర్ణత సాదించింది. రెండవ స్తానంలో కిష్టాపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థి రాకేశ్ 556, దోమ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రేరణ 556 మార్కులతో ఉత్తీర్ణత సాధించించారు. దాదాపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు చైతన్య 544, హర్థిక 543, శ్రిమాన్ 536, శబ్నాబేగం 535, చందన 525, దిర్సంపల్లి పాఠశాలకు చెందిన దీపక్‌రెడ్డి 541, గుండాల్ పాఠశాలకు చెందిన విద్యార్థి అశ్విని 524, బడెంపలల్లి పాఠశాలకు చెందిన విద్యార్థి శ్రీకాంత్ 524, దోమ కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థిని కీర్థన 523, దోమ పాఠశాలకు చెందిన విద్యార్థిని వైశాలి523, మార్కులు పాదించారు. దోమ మండలములో 92.24 శాతం ఉత్తీర్ణత సాదించినట్లు మండలవిద్యాధికారి వెంకట్ తెలిపారు. మండలములోని 10 ఉన్నత పాఠశాలలో 490 మంది విద్యార్థులకుగాను 452 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

**పది పరీక్షల్లో మెరిసిన గురుకుల విద్యార్థులు**

**ఎంజేపి గురుకులం కొడంగల్‌లో 100శాతం ఉత్తీర్ణత**

**మండలంలో 97శాతం ఉత్తీర్ణత**

**కొడంగల్,ఏప్రిల్ 29ప్రభాతవార్త**

పది పరీక్షల్లో ప్రతి సంవత్సరం మాదిరిగానే గురుకుల విద్యార్దులు 100వాతం ఉత్తీర్ణత సాధించగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్దిని ప్రశస్తి మండల టాపర్ స్దానంలో నిలిచింది. బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని మొత్తం 8 ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తంగా 97శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈఓ రాంరెడ్డి తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాల రుద్రారంలో శాలిని అనే విద్యార్దిని 515 మార్కులు సాధించింది. ఉత్తీరణ శాతంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు మీడియంలో 97 మందికి గాను 83 మంది విద్యార్దులు ఉత్తీరణ, ఇంగ్లీష్ మీడియంలో 30 మంది పాసై 100శాతం, ఉర్దు మీడియంలో 6గురు పాసై 100శాతం ఉత్తీరణ సాధించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 140 మంది విద్యార్దుల్లో 133 మందిఇద్యార్దులు ఉత్తీర్ణులైయ్యారు. మండలంలోని అంగడిరైచూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 52మంది విద్యార్దులకు గాను 49 మంది ఉత్తీర్ణతతో 94శాతం ఉత్తీర్ణత సాధించగా, పాఠశాలకు చెందిన నాగలోఈ్మ 459 మార్కులతో ప్రథమ స్దానంలో నిలిచింది. హస్నాబాద్ గ్రామంలోని జల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 45మంది విద్యార్దులకుగాను 44 మంది విద్యార్దులు ఉత్తీర్ణత కాగా పాఠశాలకు చెందిన విద్యార్దికి 491 మార్కులు సాధించారు. అలాగే పట్టణంలోని ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలో మొత్తంగా 68 మంది విద్యార్దులు పరీక్ష రాయగా 68 పాస్‌తో 100శాతం ఉత్తీర్ణత కాగా పాఠశాల విద్యార్ది సూర్యప్రకాష్ 558 మార్కులు సాధించారు. కస్తూర్బా గాంధి పాఠశాలలో 48 మంది విద్యార్దినిలు పరీక్ష రాయగా 47 మంది ఉత్తీర్ణత సాధించగా విద్యార్దిని టీ.దివ్య 507 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. మండల టాపర్‌గా నిలిచిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్దిని ప్రశస్తిని ఎంఈఓ రాంరెడ్డితో పాటు పాఠశాల ఉపాద్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## శామీర్‌పేట మండలంల్లో 95శాతం ఉత్తీర్ణత

**..లాల్‌గడిమలక్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత..ఎంఇఓ**

**శామీర్‌పేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండలంలో పదవతరగతి పరీక్షల్లో విద్యార్థులు 95శాతం ఉత్తీర్ణులు కాగా, మూడుచింతలపల్లి మండలంలో పదవతరగతి పరీక్షల్లో 94శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. బుధవారం పదవతరగతి పరీక్షా ఫలితాలు రావటంతో విద్యార్థుల్లో సంతోషం వ్యక్తం అయింది. అయితే శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి.రోషిని విద్యార్థిని (573మార్కులు) సాధించి శామీర్‌పేట మండల స్థాయిలో మొదటి టాఫర్‌గా, జిల్లా స్థాయిలో 4వ టాఫర్‌గా నిలిచినట్లు ఎంఇఓ కమలాకర్ తెలిపారు.

556మార్కులు సాధించి శామీర్‌పేట మండలంలో రెండవ టాఫర్‌గా నిలిచారు. అయితే శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి పరీక్షల్లో వందశాతం 52మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావటం పట్ల పలువురు విద్యార్థులను అభినందించారు. అదే విధంగా మూడుచింతలపల్లి మండలంలో జిల్లా పరిషత్ స్కూల్ లక్ష్మాపూర్‌లో కె.హారిక 547మార్కులు, జిల్లా పరిషత్ స్కూల్ కొల్తూర్‌లో మనస్విని 546మార్కులు, లక్ష్మాపూర్‌లో డి.సంధ్య 540మార్కులు, జిల్లా పరిషత్ స్కూల్ కొల్తూర్‌లో వి.అశ్రిత 530మార్కులు సాధించి మూడుచింతలపల్లి మండలంలో టెన్త్ టాఫర్‌గా నిలిచినట్లు ఎంఇఓ తెలిపారు.

జిల్లా పరిషత ఉన్నత పాఠశాల



లాల్ గడి మలక్ పేట.



ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న నేతలు

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న నేతలు

**కుల్కచర్ల,ఏప్రిల్,29 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం అవుతుందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు.మండల పరిధిలోని కుసుమసముద్రం గ్రామంలో వర్ణిక సత్యకు ఇందిరమ్మ ఇంల్లు మంజురు కావడంతో నిర్మాణం పూర్తి చేసుకుని బుధవారం గృహ ప్రవేశం నిర్వహించారు.ఈ గృహప్రవేశాలకు స్థానిక నాయకుతలో కలిసి వారి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్బంగా మార్కెట్ కమిటి ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్దిదారులు నూతన గృహప్రవేశం

చేయడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ సంర్పంచ్ తిరుపతయ్య, వెంకటయ్య గౌడ్, మాజి ఎంపిటిసి లక్ష్మయ్య, బాబు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పగిలిన మిషన్ భగీరథ పైపులైన్

**మరమ్మత్తు పనులు చేపట్టాలని డిసికి వినతి**

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 29, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ పరిధి యంనంపేట్‌లో మిషన్ భగీరథ నీరు పైపులైన్ లీకేజీ అయి గత మూడు నెలలుగా వృథాగా రోడ్డు ప్రవహిస్తుందని తక్షణమే పైపులైన్‌కు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరుతూ గ్రామస్తులు నర్సింహ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో తాగునీటి కొరత జనాలను వేధిస్తుండగా మరోవైపు మిషన్ భగీరథ పైపులైన్ పగిలి వృథాగా నీళ్లు పోతున్నాయని దీంతో రోడ్డు బురదమయంగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభం



భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్, తదితరులు

**దుద్యాల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుదురుమల్ల గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను సర్పంచ్ లాలప్ప ప్రారంభించారు. శిథిలావస్థకు చేరిన గ్రామపంచాయతీ భవనం స్థానంలో 30 లక్షలతో పత్యేక నిధులతో గ్రామపంచాయతీ భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గం ఇన్చార్జి తిరుపతిరెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధ, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, నాయకులు రఘుపతి, యాదవ రెడ్డి, జనార్దన్ గౌడ్, హనుమంతు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**విద్యార్థులచే ప్రమాణం చేయించిన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు**

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 29, ప్రభాత వార్త:** యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని డీపీఈవో కె. నవీన్‌కుమార్ అన్నారు. పోచారం డివిజన్ యంనంపేట్ శ్రీనిధి ఇంజినీరింగ్



యంనంపేట్ శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలలో మత్తు పదార్థాల నివారణపై ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో విద్యార్థులచే ప్రమాణం చేయిస్తున్న జిల్లా ఎక్సైజ్ పోలీస్ ఉన్నతాధికారులు.

కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువత చెడు వ్యసనాలవైపు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్ కె. నవీన్‌కుమార్‌తో పాటు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండ్ బి. ముకుంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్త పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగస్వామిని అవ్వాలని కోరారు. డ్రగ్స్‌రహిత జీవన శైలిని అనుకరిస్తానని, డ్రగ్స్ అమ్మడం, కొనడం, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని అధికారులకు తెలియజేస్తానని విద్యార్థులచే ఎక్సైజ్ పోలీస్ అధికారులు ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐ రవి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**మోమిన్‌పేట్, ఏప్రిల్ 29. ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తే పంటకు తగిన ధరతో రైతులకు లాభం చేకూరుతుందని మర్పల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ వై. మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలో నాఫెడ్ టీజీ మార్క్‌ఫెడ్ వారి ఆధ్వర్యంలో పీఏసీఎస్ నందు మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు పండించిన మొక్కజొన్నలు దళారుల వద్ద మోసపోకుండా నేరుగా మార్కెట్ కమిటీలో విక్రయించినచో పంటకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం క్వింటాలుకు 2400, రూపాయల మద్దతు ధర ప్రకటిందని కనుక రైతు తమ పట్టాదారు పాసు పుస్తకము జిరాక్స్, బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకము జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఏఈఓ లేదా ఆర్ఎస్ఎస్ ఆన్‌లైన్ లో ఉన్న రైతు ధృవీకరణ పత్రం సమర్పించి తమ పంటలను ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా విక్రయించుకోవాలని తెలిపారు. రైతు తమ పంట నాణ్యత కలిగి ఉన్నచో ఖచ్చితంగా



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసి చైర్మెన్ మహేందర్ రెడ్డి.

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు, తూకంలో కూడా ఎలాంటి మోసాలకు తావు లేకుండా అమ్ముకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, మాధవి పీఐసి అధారి, నాగార్జున డీసీఓ, చెంద్రయ్య ఆడిట్ అధికారి, మండల రెవెన్యూ తహసిల్దారు రవిందర్, టీజి మార్క్‌ఫెడ్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు చెంద్రయ్య, గిరిసింగ్, ఎరాజ్ పాషా, మహిపాల్, సత్యనారాయణగౌడ్, బుచ్చయ్య, సహకార బ్యాంకు మేనేజర్ నారాయణ రెడ్డి, సీఈఓ శేఖర్, సిబ్బంది బాలయ్య, రవి, రమేష్, సందీప్ కుమార్, శివకుమార్, రాజు, ప్రజాత్రినిధులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన భూమిని కాపాడాలి

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్, 29, (ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కచర్ల గ్రామంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని జనసేన పార్టీ మండల ఇంచార్జీ బూమగళ్ల రామకృష్ణ బుదవారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో గల భూమిలో కొంతమంది భూ కబ్జాకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి భూ కబ్జాని నివారించాలని ఆయన కోరారు.

## ఇద్దరు వ్యక్తుల బైండోవర్

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్, 29, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వేపకుచ్చతాండాకు చెందిన ఇద్దరు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ బుదవారం తెలిపారు. తాండాకు చెందదిన ఆకాష్‌నాయక్, అతని తండ్రి శంకర్ పెళ్లికి వచ్చిన వారి ఇంట్లోకి గొడవ పడిన ఘటనలో వారిని తహసీల్దారు ముందు బైండోవర్ చేసినట్లు ఆయన పెర్కొన్నారు.

# ఘనంగా శ్రీరంగనాథ స్వామి కల్యాణోత్సవం

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 29, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఎమ్మెల్యే రాక సందర్బంగా ఆలయ కమిటీ చైర్‌పర్సన్ నర్రీ మంజుల శ్రీశైలం దంపతులు స్వాగతం పలికి స్వామి వారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు బీజేపీ నేతకు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ బ్రహోత్సవాల్లో భాగంగా సాగుతున్న వేడుకల్లో కాశీ పీఠం పీఠాదీశ్వరులు శ్రీ శివనాగేంద్ర సరస్వతీ పండితులు పాల్గొని బలిపీఠ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం తన ప్రవచనాలతో భక్తులను ముగ్దులను చేశారు. ఈ సందర్బంగా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారి కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



పోచారం డివిజన్ యంనంపేట్ రంగనాథ స్వామివారి కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ నర్రీమంజుల శ్రీశైలం, డైరక్టర్లు పత్తెపు



శ్రీ రంగనాథ స్వామి వారి కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న దంపతులు స్వామి వారికి కళ్యాణం చేయిస్తున్న దృశ్యం.

శ్రీహరి, మమత, శ్రీలత, బాస్కర్ స్థానిక నాయకులు దర్శన్, పోశెట్టి, సహదేవ్ గౌడ్, సగ్గు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా భక్తులకు సాయినాథ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

# జిల్లా ప్రెస్‌క్లబ్‌కు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలి

..మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

..జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన

..మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రెస్‌క్లబ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ సూచించారు. జిల్లాలో ప్రభుత్వ భూములు వందలాది ఎకరాలు కబ్జాలు అవుతున్నా ప్రెస్‌క్లబ్‌లకు, పేదలకు వంద గజాల స్థలాలు కేటాయించని పరిస్థితులు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రెస్‌క్లబ్‌ను జిల్లా కలెక్టరేట్‌కు ఎదురుగా ప్రైవేట్ భవనంలో జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యాలయంను మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు ప్రారంభించారు. దీనిలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ కూడ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తరువాత పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ విచ్చేసి జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో పూజలు చేశారు. ఆ తరువాత జిల్లా ప్రెస్‌క్లబ్ ఛాంబర్‌ను ఎంపి ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగ ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్రకీలకమని, ప్రజా సమస్యలను వెలికి తీయటంలో పరిష్కారానికి ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లటంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జిల్లా స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా జిల్లా ప్రెస్‌క్లబ్ కావటం అవసరమన్నారు. జిల్లా ప్రెస్‌క్లబ్‌ను ప్రారంభించటం పట్ల సంతోషం వ్యక్తం చేసి కమిటీ వారిని అభినందించారు. విలేకరులకు మౌళిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఎంపితో పాటు దీనిలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, మండల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. దీనికి ముందుగా మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌లు జిల్లా ప్రెస్‌క్లబ్ స్థలం కేటాయింపునకు, భవన నిర్మాణంకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని, ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు తమ పాత్రను నిర్వహించటం జరుగుతుందని జిల్లా ప్రెస్‌క్లబ్ ఆఫీస్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించుకోవటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో



మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, పాల్గొన్న తదితరుల దృశ్యం

డిపిఆర్ఓ స్వర్ణలత, ఐఅండ్‌పిఆర్ డిఇ నాగాంజలి, శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, జిల్లా టిజిఓఎస్ అధ్యక్షులు జి.వినోద్‌కుమార్, టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాష్, కార్తీక్, భరత్‌కుమార్, టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర కోశాదికారి ఎం.వెంకట్‌రెడ్డి, జిల్లా ఆ యూనియన్ అధ్యక్షులు గడ్డమీది బాల్‌రాజ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, టియుడబ్ల్యు 143 జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశ్వర్, జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రవిచంద్ర, కార్యదర్శి రవీందర్, పలువురు కమిటీ వారు, సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారుల భద్రతపై విస్తృతంగా ప్రచారం చేయాలి

**-చేవెళ్ల ఎంపిడిఓ హిమబిందు సూచన**

**చేవెళ్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

చిన్నారుల భధ్రతపై విస్తృతంగా ప్రచారం చేయాలని చేవెళ్ల ఎంపిడిఓ హిమబిందు సూచించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో బాగంగా చేవెళ్ల డివిజన్ షీ టీమ్స్ ఎస్ఐ బి.శ్యాం సుందర్ అద్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో, చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రిలో, చేవెళ్ల ఎంపిడిఓ కార్యాలయంలో పలు అంశాలపై అవగాహన సదస్సులను నిర్వహించారు.ఈ సందర్బంగా చేవెళ్ల ఎంపిడిఓ హిమబిందు మాట్లాడుతూ బాలికల హక్కుల రక్షణకు గల చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. బాల్యవివాహలను ఎవరైన చేసిన చట్టపరంగా శిక్షర్హులన్నారు.మహిళలకు, చిన్నపిల్లలకు ఎమైన ఇబ్బందులు తలెత్తితే డయల్ 100కు లేదా 112కి, సైబర్ నేరాలపై 1930కి, బాల్యవివాహలు చేస్తే 1098కి పోన్ చేయాలన్నారు. మహిళల పట్ట ఎవరైన అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై పోన్ నంబర్ 8712663673 కి





సమాచారం ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్‌లో ఎవరైన సమాచారంను అడిగితే చేప్పకుడదని, ఆన్‌లైన్ బిజినెస్ అంటూ మోసం చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరు పోన్ చేసిన ఓపిటి అడిగిన చేప్పవద్దని,ఇన్‌స్ట్రాగ్రామ్,షేస్‌బుక్‌లల్లో మహిళలు, అమ్మాయిలు పోటోలను అప్‌లోడ్ చేయకుడదని, సోషల్ మిడియాలో వస్తున్న వాటికి రిప్లై ఇవ్వకుడన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ కమీషనర్ వెంకటేశం, చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రి సూపరిండెంట్ రాజేంద్రప్రసాద్,చేవెళ్ల షీ టీం సిబ్బంది మల్లేష్,జ్యోతి వైద్యనాథం తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**కొడంగల్,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:**

ఈనెల 27న రాత్రి కొడంగల్ పట్టణంలోని యాద్గీర్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతు యువకుడు మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 27న రాత్రి హైద్రాబాద్=బిజాపూర్ జాతీయ రహదారి యాద్గీర్ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్న కొడంగల్ పట్టణానికి చెందిన నర్సపురం శివకుమార్(31)ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు.చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు.తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స పొందుతూ బుధవారం తెల్లబారుజామున మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించి డ్రైవర్‌ను అరెస్టు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



మృతి చెందిన యువకుడు





కోచింగ్ నిర్వాహకులన అభినందిస్తున్న ఆర్బీఓఎల్ ఎండి సరళారెడ్డి

## ప్రణాళికతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం మీదే

**-- ఆర్బీఓఎల్ ఎండి బుయ్యని సరళారెడ్డి**

**తాండూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళిక, అంకితభావంతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం మీదే అని ఆర్బీఓఎల్ ఎండి బుయ్యని సరళారెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని సిద్దార్థ కళాశాలలో హిందూ ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో గత 40రోజులుగా ఉచిత ఎంసెట్ కోచింగ్ తరగతులు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి సరళారెడ్డి ముఖ్య అతిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్ శిక్షణ తరగతులు నిర్వహించిన ధార్మిక పరిషత్ సభ్యులను అభినందించారు. గురువుల మార్గదర్శనంలో, విషయ పరిజ్ఞానం పెంచుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని తెలిపారు. అభ్యాసమే మనిషిని పరిపూర్ణులుగా మారుస్తుందని, విద్యార్థులు అందరూ అంకితభావంతో, ప్రణాళిక బద్దంగా చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక పరిషత్ కన్వీనర్ గాజుల బస్వరాజ్, అధ్యాపకురాలు ఉమాదేవి, తాండూరు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నరేందర్, ఎంసెట్ కోచింగ్ కన్వీనర్ పర్యాద రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, ధార్మిక పరిషత్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**జవహర్ నగర్ ఎసిపి హెచ్చరిక**

**జవహర్ నగర్, ఏప్రిల్ 29. ప్రభాతవార్త:** పెట్రోల్‌ను కృత్రిమంగా కొరతగా చూపిస్తూ వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న బంకు యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జవహర్ నగర్ ఏసీపీ చక్రపాణి హెచ్చరించారు.వాహనదారులకు పెట్రోల్ అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న సమాచారంతో బుధవారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు పెట్రోల్ బంకులను ఏసీపీ చక్రపాణి పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెట్రోల్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని, కొరతపై వస్తున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. బంకుల్లో పెట్రోల్ నిల్వలు ఉన్నప్పటికీ నో స్టాక్ బోర్డులు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే యజమానులపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు.ఇప్పటికే సివిల్ సప్లై అధికారులతో





కలిసి సంయుక్త తనిఖీలు చేపడుతున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన బంకులను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అనంతరం అధికారులు పలు పెట్రోల్ బంకులను సందర్శించి పరిస్థితిని సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు, ఎస్ఐలు రామనాయక్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





బ్యానర్‌ను ప్రదర్శిస్తున్న ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు, చిత్రంలో మున్సిపాలిటీ చైర్మన్ పత్య

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్త అవసరం

**ఆమనగల్లు, ఏప్రిల్29, ప్రభాతవార్త:** ప్రలోభాలకు గురి చేసి అమాయక ప్రజలను దోచుకుంటున్న సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆమనగల్లు ఎస్‌హెచ్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. వివిధ రకాలుగా ప్రజలను మోసం చేసేందుకు పన్నాగాలు రచిస్తుం టారని, ఫోన్ కాల్స్, మెసెజ్‌లను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్ళు మోసం చేసేందుకు కుట్రలు చేస్తుంటారని ఆయన హెచ్చరించారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం సైబర్ నేరాలపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అరీవ్, అలీవ్ ప్రచార అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్ నేనావత్ పత్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరై నారు. పెద్దసంఖ్యలో హాజరైన యువతకు ఈసందర్బంగా ఎస్‌హెచ్ఓ వెంకటేశ్వర్లు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ నేరాలకు గురైతే సైబర్ హెల్ప్‌లైన్ 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నెంబర్‌లను సంప్రదించాలని వెంకటేశ్వర్లు సూచించారు.

కార్యక్రమంలో ఆమనగల్లు ఎస్సై సీతారాంరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శంకర్‌నాయక్, కౌన్సిలర్లు మొక్తాల వెంకటయ్య, సురేష్‌నాయక్, శివప్రసాద్, ఆరీఫ్, విడియాల ప్రసాద్, డబ్ల్యూపీసీలు, పోలీస్‌సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేటి నుండి నిరుద్యోగులకు ఐక్యత ఉచిత శిక్షణ

**ఆమనగల్లు, ఏప్రిల్29, ప్రభాతవార్త:** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలపై ఏప్రిల్ 30 నుండి ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శిక్షణను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ప్రతిరోజు 9గంటల పాటు అత్యుత్తమ అధ్యాపక బృందంతో తరగతులు ఉంటాయని, ఫిజికల్ శిక్షణతోపాటు థియరీ వంటి ప్రత్యేక శిక్షణలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అందుకు కావలసిన పుస్తకాలు కూడా ఉచితంగా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఐక్యత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశామని, ఇప్పటికే కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి, వెల్దండ మండ లాల్లో శిబిరాలను ప్రారంభించినట్లు ఆయన వివరించారు. ఉద్యోగ అన్వేషణలో ఉన్న నిరుద్యోగులందరూ ఈశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సుంకిరెడ్డి పిలుపునిచ్చారు.



ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## ఇందిరమ్మ ఇల్లు ప్రజాసంక్షేమానికి నిదర్శనం

**..ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**

**పెద్దేముల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇల్లు పథకం ప్రజాసంక్షేమానికి నిదర్శమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారంబషీరాబాద్ మండలం ఇందర్‌చెడ్ గ్రామంలో మండిగి రమేష్, కాశీంపూర్ గ్రామంలో పట్లోళ్ల చంద్రకళ ఇళ్ళ గృహప్రవేశ పూజలకు ఎమ్మెల్యే హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఎన్నో ఎళ్ళుగా ఉన్న సొంతింటి కలను నిజం చేసిందని అన్నారు. చిరకాలంగా పాత ఇళ్ళలో, గుడిసెల్లో, అద్దె ఇళ్ళల్లో జీవిస్తున్న కుటుంబాలు ఇప్పుడు పక్కా ఇంటిల్లో నివసించే అవకాశం పొందాయని అన్నారు. సొంత ఇల్లు ఉండటం వల్ల మహిళలకు భద్రత, కుటుంబాలకు సామాజిక గౌరవం పెరిగిందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తంచేస్తు సిఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నారు.



ఎమ్మెల్యేతో కలిసి ఆనందాన్ని పంచుకుంటున్న లబ్దిదారులు

వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి

## మానవసేవ యే మాధవసేవ

**రామ్ ,విజయ దంపతులు చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణీ**

**తలకొండపల్లి ఏప్రిల్29,ప్రభాత వార్త ;**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర వెల్జాల్ గ్రామ రామ్ (సుల్తాన్)విజయ దంపతుల పెళ్లి రోజుసందర్భంగా వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సుల్తాన్ మాట్లాడుతూ....వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి కార్యక్రమం ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ్ యాదవ్,కృష్ణయ్య గౌడ్, ఆరిఫ్,రాజు, గోదా జంగాయ్య,లింగం,పవన్, పృథ్వి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో యువతి అదృశ్యం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** దుకాణంకు వెళ్లిన ఓయువతీ కనిపించకుండా పోయిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ డివిజన్ కొండాపూర్‌కు చెందిన సముద్రాల రాజు కూతురు ప్రగతి (18) మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇంట్లో దుకాణంకు వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్లగా సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో తండ్రి రాజు ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా యువతీ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.